
JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి | బుధవారం 10-09-2025
Medchal - Malkajgiri | Wednesday 10-09-2025
jayabherinews
సంపుటి : 02 | సంచిక : 105 | పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 105 | Pages : 8 | ₹: 5

సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు సామాన్యులు కూడా ఉండటంతో జనాల్లో ఆసక్తి నెలకొంది. అందరు అనుకున్నట్లుగానే జబర్దస్త్ ఫేం రీతూ చౌదరి ఈసారి హౌస్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. రావడం రావడమే తనలోని బోల్డ్ యాంగిల్స్ చూపిస్తూ ఆటలో అట్రాక్షన్ అవుతోంది. సోషల్ మీడియాలో కాకరేపే ఫోటోలు వదులుతూ రచ్చ చేసే రీతూ చౌదరి బ్యాక్ గ్రౌండ్ చాలామందికి తెలిసి ఉండదు. మే 4న తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో రీతూ చౌదరి జన్మించింది. ఆమె యూసఫ్గూడలోని సెయింట్ మేరీ స్కూల్లో మాస్ కమ్యూనికేషన్ పూర్తి చేసింది. రీతూ చౌదరి అనగానే 'జబర్దస్త్' కామెడీ షో ఫేమ్ అనుకుంటారు కానీ.. అంతకు ముందు ఆమె కొన్ని సీరియల్స్ లో నటించి బుల్లితెర ప్రేక్షకులకు దగ్గరయ్యారనే విషయం చాలా తక్కువమందికి తెలుసు. చిన్న చిన్న కార్యక్రమాలకు యాంకర్ గా చేస్తూ కెరీర్ ప్రారంభించిన రీతూ.. ప్రదీప్, సుమా కలసి హోస్ట్ చేసిన 'ప్రదీప్ పెళ్లి చూపులు' కార్యక్రమంలో పాల్గొని బుల్లితెర ఆడియన్స్ కి పరిచయం అయింది.



# నేపాల్‌లో రాజకీయ సంక్షోభం..?

- ప్రధాని పదవికి కేపీ శర్మ ఓలీ రాజీనామా
- నేపాల్ లో సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వం నిషేధం
- నిషేధం విధించడాన్ని నిరసిస్తూ యువత నిరసన
- హింసాత్మకంగా మారిన నిరసన
- 20 మంది మృతి.. 300 మందికిపైగా గాయాలు
- మంత్రుల రాజీనామా.. దుబాయ్‌కి ప్రధాని ఓలీ..!



**జయభేరి, న్యూ డిల్లీ, సెప్టెంబర్ 9 :**

చేపట్టిన ఉద్యమం రణరంగాన్ని తలపించింది.ఈ నిరసనల్లో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. 300 మందికిపైగా గాయపడ్డారు. యువత హింసాత్మక నిరసనల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల నిషేధంపై నేపాల్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఫేస్‌బుక్, ట్విటర్, వాట్సాప్‌తోసహా 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను నిషేధిస్తూ ఈ నెల 4న తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నట్లు ప్రకటించింది. అయినప్పటికీ నిరసనలు చల్లారట్లేదు. మరోవైపు రాజధాని సహా పలు ప్రధాన నగరాల్లో సైన్యం మోహరించింది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. నేపాల్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తినట్లు తెలుస్తోంది. ఆ దేశ ప్రధాని కేపీ ఓలి రాజకీయ సంక్షోభంలో ఇరుక్కున్నారు. ఇప్పటికే పలువురు కేబినెట్ మంత్రులు రాజీనామా చేశారు. హోంమంత్రి రమేష్ లేఖక్ అధికారికంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. కేబినెట్ సమావేశంలో లేఖక్ తన రాజీనామాను ప్రధాని ఓలికి సమర్పించారు. ఆ తర్వాత వ్యవసాయ శాఖ మంత్రి రామ్‌నాథ్ అధికారి, ఆరోగ్య శాఖ మంత్రి ప్రదీప్ పౌడేల్ కూడా తమ పదవులకు రిజైన్ చేశారు. దీంతో నేపాల్‌లో రాజకీయ సంక్షోభం నెలకొనే పరిస్థితి తలెత్తింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో నేపాల్ ప్రధాని కేపీ ఓలి దేశం విడిచి పారిపోయేందుకు సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఆయన దుబాయ్ కి వెళ్లేందుకు రెడీ అవుతున్నట్లు సమాచారం. హిమాలయ ఎయిర్‌లైన్స్ అనే ప్రైవేట్ విమాన యాన సంస్థకు చెందిన ఫ్లైట్‌లో ఆయన దుబాయ్ వెళ్లేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ఆయన ఇప్పటికే ఉప ప్రధాన మంత్రికి తాత్కాలిక బాధ్యతలు కూడా అప్పగించినట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.



# ఆర్ఆర్ఆర్ పనులకు అనుమతులు

భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్ట్ వరకు 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి వెంటనే అనుమతులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం కూడా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాజధానుల మధ్య గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించాల్సి ఉందని గుర్తుచేశారు.

**జయభేరి, న్యూఢిల్లీ :**

తెలంగాణకు సముద్ర రేవు లేనందున, బందరు పోర్ట్ వరకు సరకు రవాణాకు వీలుగా గ్రీన్ ఫీల్డ్ రహదారి మంజూరు చేయాలని కోరారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ రహదారిలో 118 కిలోమీటర్లు తెలంగాణలో మిగతా భాగం ఏపీలో ఉంటుందని వివరించారు. పలువురు ఎంపీలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో వారి నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్బంగా రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల నిర్మాణం, అనుమతులు, పనుల వేగవంతంపై చర్చించారు. హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు కు (నార్త్) 90 శాతం భూ సేకరణ పూర్తయినందున వెంటనే ఆర్థిక పరమైన, అలాగే కేంద్ర మంత్రిమండలి అనుమతులు ఇచ్చి పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రి కోరారు. ఆర్ఆర్ఆర్ (ఉత్తర)కు సమాంతరంగా ఆర్ఆర్ఆర్ (దక్షిణ భాగం) పనులు చేపట్టాలని, అందుకు వెంటనే అన్ని అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌ను ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీశైలంతో అనుసంధానించే మన్ననూర్ శ్రీశైలం రహదారి అమ్రాబాద్ టైగర్ రిజర్వు పరిధిలో ఉన్నందున 4 వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలన్నారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే ఏపీలోని కృష్ణపట్నం రేవుతో పాటు మార్కాపురం, కంభం, కనిగిరి, నెల్లూరులకు

...మిగతాది 2 లో

# చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారు

**జయభేరి, తిరుమల, సెప్టెంబర్ 9 :**



సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌ను బాగా అభివృద్ధి చేస్తున్నారని తెలంగాణ మాజీ మంత్రి సీహెచ్ మల్లారెడ్డి ప్రశంసించారు. ప్రధాని మోదీ ఏపీకి రూ.లక్షల కోట్లు కేటాయిస్తుండగా.. సీఎం చంద్రబాబు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కొనియాడారు. తెలంగాణ అన్ని రంగాల్లో వెనుకబడుతుందని, కేసీఆర్ మళ్లీ సీఎం కావాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో నెంబర్ వన్‌గా ఉండే తెలంగాణ ఇప్పుడు కాంగ్రెస్ పాలనతో ఆగమాగం అవుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రతి ఏడాది తన పుట్టినరోజు సందర్భంగా తిరుమలకు వచ్చి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటానని తెలిపారు. తెలంగాణ మాజీ మంత్రి మల్లారెడ్డి మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మల్లారెడ్డి మాట్లాడారు.. 'ప్రతి పుట్టినరోజు సందర్భంగా తిరుమలకు వచ్చి శ్రీవారిని దర్శనం

...మిగతాది 2 లో



# ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే గెలుపు

- భారత ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఎన్నిక..

**జయభేరి, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:**

భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే కూటమికే గెలుపు సొంతమైంది. నూతన ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ భారీ విజయం సాధించారు. ఇండీ కూటమి నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేసిన బి.సుదర్శన్‌రెడ్డి ఈ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. దేశ రాజధాని ఢిల్లీలో మంగళవారం భారత ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఈ సాయంత్రం 5 గంటలకు ముగియగా, ఓట్ల లెక్కింపు అనంతరం రాత్రి 7:30 గంటలకు ఫలితాలు వెలువరించారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా.. ఇండీ కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్ 152 ఓట్ల మెజారిటీతో భారీ విజయం సాధించారు. మొత్తంగా 781 అర్హులైన ఎంపీలలో 767 మంది ఓటు వేశారు. కాగా.. ఈ ఎన్నికల్లో 98.2 ఓటింగ్ శాతం నమోదైంది. మరోవైపు కొంతమంది ప్రతిపక్ష ఎంపీలు క్రాస్‌ఓటింగ్ కు పాల్పడినట్లు తెలుస్తోంది. ప్రతిపక్ష పార్టీలో చీలికలు ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించాయి. దీంతో ఎన్డీఏ అభ్యర్థి, ప్రస్తుత మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ భారతదేశ 15వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైనట్లు అయ్యింది. ఆయన, తన ప్రత్యర్థి ఇండియా బ్లాక్ అభ్యర్థి బి.సుదర్శన్ రెడ్డిని సునాయాసంగా ఓడించారు. మొత్తం 767 ఓట్లలో రాధాకృష్ణన్ ఏకంగా 452 ఓట్లు సాధించి ప్రత్యర్థిని చిత్తు చేశారు. కాగా.. ఈ ఎన్నికల్లో 752 ఓట్లు చెల్లుబాటు అవగా.. 15 చెల్లని ఓట్లు నమోదయ్యాయని రిటర్నింగ్ అధికారి పీసీ మోడీ విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

మొత్తం ఓట్లు.. 781, విజయానికి కావాల్సిన ఓట్లు.. 377, ఎన్నికల్లో ఓటు వేయని ఎంపీలు.. 14 మంది, మొత్తం పోలైన ఓట్లు.. 767 మంది, ఎన్డీయే అభ్యర్థికి వచ్చిన ఓట్లు.. 452, ఇండీ కూటమి అభ్యర్థికి వచ్చిన ఓట్లు.. 300, ఎన్డీయే అభ్యర్థి మెజార్టీ.. 152 ఓట్లు, చెల్లని ఓట్లు.. 15, చెల్లుబాటైన ఓట్లు .. 752.

# ఏసీబీ వలలో టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారిక



- అధికారుల ముందు కంటతడి పెట్టిన మణిహారిక

**జయభేరి, నార్సింగి, సెప్టెంబర్ 9 :**

హైదరాబాద్ లోని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల రాధ రియల్టర్ వెంచర్‌లో ఒక ప్లాట్‌కు ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (LRS) క్లియరెన్స్ ఇచ్చేందుకు 10 లక్షలు లంచం డిమాండ్ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారిక. 4 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వినోద్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు ఈ ఆపరేషన్ నిర్వహించారు. వినోద్ నుండి లంచం తీసుకుంటుండగా, ఏసీబీ అధికారులు మణిహారికను పట్టుకున్నారు.

# హాస్పిటల్‌లో లేడీ పేషెంట్‌కి మత్తిచ్చిన కాంపౌండర్..

- కరీంనగర్ పట్టణంలో రెండ్రోజుల క్రితం జరిగిన దారుణ సంఘటనలో పోలీసులు పురోగతి సాధించారు. దీపిక హాస్పిటల్లో జ్వరంతో బాధపడుతున్న యువతిని చికిత్స కోసం ఆమె తల్లిదండ్రుల హాస్పిటల్ అడ్మిట్ చేయించారు.



**జయభేరి, కరీంనగర్ :**

కరీంనగర్ పట్టణంలో రెండ్రోజుల క్రితం జరిగిన దారుణ సంఘటనలో పోలీసులు పురోగతి సాధించారు. దీపిక హాస్పిటల్లో జ్వరంతో బాధపడుతున్న యువతిని చికిత్స కోసం ఆమె తల్లిదండ్రుల హాస్పిటల్ అడ్మిట్ చేయించారు. హాస్పిటల్ లో కాంపౌండర్ కమ్ టెక్నీషియన్‌గా డ్యూటీ చేస్తున్న మహారాష్ట్ర చెందిన దక్షిణామూర్తి అనే వ్యక్తి నైట్ డ్యూటీలో ఉన్న సమయంలో పేషెంట్ పట్ల దురుద్దేశంతో లైంగిక

...మిగతాది 2 లో

# తాత రాజకీయ వారసత్వమా? కాంగ్రెస్ అధిష్టానం వ్యూహమా?



**జయభేరి, కర్నూలు, సెప్టెంబర్ 8:**

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల తన కుమారుడు రాజారెడ్డిని రాజకీయాల్లోకి దింపుతున్నారు. దాని తాలూకు సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈరోజు కర్నూలు ఉల్లి రైతులను పరామర్శించడానికి హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లిన షర్మిల తనతోపాటు కుమారుడు రాజారెడ్డిని కూడా తీసుకువెళ్లారు. ఆయనకు ఇదే మొట్టమొదటి రాజకీయ యాత్ర. ఇంటి నుంచి బయలుదేరి వెళ్లే ముందు అమ్మమ్మ విజయమ్మ కాళ్లకు మొక్కి ఆశీర్వాదం తీసుకున్నట్టు షర్మిల సన్నిహితులు చెబుతున్నారు. భవిష్యత్తులో ఏపీ రాజకీయాల్లో తాత రాజకీయ వారసత్వాన్ని కుమారుడు రాజారెడ్డికి అందించడానికి వైయస్ షర్మిల ఇప్పటినుంచే వ్యూహం రెడీ చేస్తున్నారు.2024 ఎన్నికలకు ముందు తన అన్న అప్పటి ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో విభేదించి తెలంగాణలో

...మిగతాది 2 లో

# యంగ్ ఇండియా మోడల్ స్కూళ్లకు ఆర్థిక సహాయం

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఆర్ఆర్ఆర్ పనులకు అనుమతులు

రాకపోకలు సులుభమవుతాయని చెప్పారు. రావిర్యాల ఆమన్‌గల్ మన్ననూర్ 4 వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారిని నిర్మించాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ మంచిర్యాల మధ్య ఉన్న రాజీవ్ రహదారిపై వాహన రద్దీ అధికంగా ఉన్నందున హైదరాబాద్ మంచిర్యాల మధ్య నూతన గ్రీన్‌ఫీల్డ్ రహదారిని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఆర్ఐఎఫ్ కింద రూ.868 కోట్లతో పంపిన రహదారుల పనులను మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారు. సీఆర్ఐఎఫ్ పనులకు వారంలోపు అనుమతులు ఇస్తామని తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీ అమరావతి బందరు పోర్ట్ గ్రీన్‌ఫీల్డ్ రహదారికి సంబంధించి తమ శాఖ అధికారులను హైదరాబాద్‌కు పంపుతానని హామీ ఇచ్చారు. ఈ అంశంపై ఎన్‌హెచ్, ఎన్‌హెచ్ఏఐ అధికారులతో ఈ నెల 22వ తేదీన హైదరాబాద్‌లో సమీక్ష నిర్వహిస్తామని ముఖ్యమంత్రి వివరించారు.

## చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారు

చేసుకుంటున్నాను. స్వామి వారిని కోరిన కోర్కెలు నెరవేర్చుతున్నారు. నా మీద స్వామి వారి అనుగ్రహం ఉంది. యూనివర్సిటీలు కావాలని గతంలో కోరుకున్నాను. ఒకటి రెండు కాదు మూడు డీమ్డ్ యూనివర్సిటీలు నడుపుతున్నారు. హైదరాబాద్ లో ఇలా నడుపుతున్న ఏకైక వ్యక్తిని నేను. దాదాపు 50 వేల మంది విద్యార్థులు మా విద్యాసంస్థల్లో చదువుకుంటున్నారు. 1984 నుంచి రాజకీయాల్లో ఉన్నాను. నేను కోరకున్నా భగవంతుడు నన్ను ఎంపీని చేశారు. ఆపై తెలంగాణ మంత్రిగా చేశారు. ఇప్పుడు నన్ను ఎమ్మెల్యేగా స్వామివారు ఆశీర్వదించారు. దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా, నెంబర్ వన్‌గా తీర్చిదిద్దారు. దేశంలో అన్నపూర్ణగా తెలంగాణను మార్చిన ఘనుడు కేసీఆర్. ఐటీ రంగంలో కేటీఆర్ మూడు లక్షల ఉద్యోగాలు హైదరాబాద్ కు తెచ్చారు. ప్రపంచంలో ఉన్న మల్టీ నేషనల్ కంపెనీలన్నీ హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. దేశంలోనే హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో నెంబర్ వన్‌గా ఉండేది. ఇప్పుడు అన్ని రంగాల్లో పతనమయ్యాం. ఇప్పుడు రాష్ట్రం మొత్తం ఆగమాగం అవుతోంది. ఒకనాడు ఆంధ్రాలో భూములు, ఆస్తులు అమ్ముకుని హైదరాబాద్ కు వచ్చేశారు. ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. ఇక్కడ నుంచి పోయి ఏపీలోనే భూములు కొంటున్నారు. సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌ను బాగా అభివృద్ధి చేస్తున్నారు. ప్రధాని మోదీ ఏపీకి లక్షల కోట్లు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. తెలంగాణలో అభివృద్ధి ఆగిపోయింది. తలసరి ఆదాయంలో దేశంలోనే నెంబర్ వన్‌గా ఉండే రాష్ట్రం ఇప్పుడు కిందకి పడిపోతుంది. మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని తిరుమల శ్రీవారిని కోరుకున్నాను' అన్నారు.

## కాంగ్రెస్ అధిష్టానం వ్యూహమా?

సొంత పార్టీ పెట్టారు షర్మిల. తర్వాతి పరిణామాల దృష్ట్యా కాంగ్రెస్ లో చేరి ఏపీ పీసీసీ అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టారు. ఆమె ఆధ్వర్యంలో 2024 ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు గెలవకపోయినా జగన్ ఓటమిలో తమదైన పాత్ర పోషించామని షర్మిల వర్గం చెబుతోంది. అయితే అదే సమయంలో షర్మిల పోకడతో విభేదించి కొంతమంది కీలక నేతలు పార్టీకి దూరమయ్యారు. మరోవైపు జగన్ పార్టీ నుంచి భారీగా వలసలు ఉంటాయని ఊహించిన షర్మిలకు ఇంతవరకూ అలాంటి సూచనలు పెద్దగా కనిపించలేదు. దాంతో వైయస్ రాజారెడ్డి, రాజశేఖర్ రెడ్డిల రాజకీయ వారసుడిగా తన కుమారుడు రాజారెడ్డిని రాజకీయాల్లోకి దింపాలని ఆమె భావిస్తోంది. విదేశాల్లో ఉన్నత విద్యపూర్తి చేసుకున్న రాజారెడ్డిని ఏపీ రాజకీయాల్లోకి రంగ ప్రవేశం చేసేలా షర్మిల వర్గం ప్లాన్ చేసినట్టు సమాచారం. తల్లి ద్వారా రెడ్డి, తండ్రి ద్వారా బ్రాహ్మణ లతో పాటు క్రిస్టియన్ వర్గాలను కూడా రాజారెడ్డి ద్వారా పార్టీ వైపు ఆహ్వానించొచ్చని వైయస్ షర్మిల ఆలోచన. మరోవైపు కాంగ్రెస్ అధిష్టానం కూడా ఆ మేరకు షర్మిలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. కారణాలు ఏవైనా షర్మిల కుమారుడు రాజారెడ్డి రాజకీయ రంగ ప్రవేశానికి అడుగులు పడిపోయినట్టే. అవునన్నా కాదన్నా తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో రాజకీయ వారసులుగా కొడుకులకు ఉన్న అవకాశం ఆదరణ కూతుళ్లకు ఉండటం లేదు అన్నది వాస్తవం. అంతలా ఇక్కడ పురుషాధిక్య భావన సమాజంలో పాతుకు పోయిందన్న విశ్లేషణలు ఎప్పటి నుంచో ఉన్నాయి. ఆ దిశగా ఆలోచిస్తే మనకు ఎన్నో ఉదాహరణలు కనిపిస్తాయి. మరోవైపు వైయస్ జగన్మోహన్ రెడ్డికి కుమారులు లేరు. ఇద్దరూ కుమార్తెలే. దానితో రానున్న రోజుల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి వారసత్వం తన కుమారుడికే దక్కుతుందని షర్మిల భావిస్తున్నారు. అందుకే ఆ దిశగా కుమారుడు రాజారెడ్డిని సానపెట్టే ప్రయత్నం చేస్తున్నారని. మరి షర్మిల ప్రయత్నాలు ఏ మేరకు ఫలిస్తాయో చూడాలి. దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి మనవడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేనల్లుడు, పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల కుమారుడు రాజకీయాల్లోకి వస్తారని ప్రచారం ప్రారంభమైంది. ఈరోజు ఆయన కర్నూలు ఉల్లి మార్కెట్ లో పర్యటించారు. తన తల్లి షర్మిల తో కలిసి రాజారెడ్డి మార్కెట్ కు వెళ్లారు. ఉల్లి ధరతో పాటు ఇతర వివరాలను రైతుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు అమ్మమ్మ విజయమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు. అటు తర్వాత తల్లితో పాటు మార్కెట్ సందర్శనకు వెళ్లడం చర్చకు దారితీస్తోంది. దీంతో ఆయన త్వరలో రాజకీయ అరంగేట్రం చేస్తారని పొలిటికల్ వర్గాల్లో చర్చ ప్రారంభం అయ్యింది. 1978లో వైయస్ రాజశేఖర్ రెడ్డి పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. అంతకంటే ముందే రాజశేఖర్ రెడ్డి తండ్రి రాజారెడ్డి పులివెందుల ప్రాంతంలో స్థానిక రాజకీయాలు చేసేవారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఆ ప్రాంతంలో తనదైన ముద్ర చాటుకునేవారు. ఈ క్రమంలో వైద్యవృత్తి నుంచి రాజకీయాల్లో అడుగుపెట్టారు రాజశేఖర్ రెడ్డి. తదనంతరం రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో చాలామంది చట్టసభలకు ఎన్నికయ్యే వారు. చాలామంది పదవులు అనుభవించారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీలో చాలా యాక్టివ్‌గా పని చేశారు షర్మిల. సోదరుడు జగన్మోహన్ రెడ్డి కేసుల్లో జైలుకు వెళ్తే పార్టీ బాధ్యతలను తీసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పాదయాత్ర సైతం చేశారు. 2019 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు దోహదపడ్డారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత తలెత్తిన విభేదాలతో సోదరుడు జగన్మోహన్ రెడ్డికి దూరమయ్యారు. తెలంగాణలో తన తండ్రి పేరిట పార్టీని ఏర్పాటు చేశారు. వచ్చే ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీని బలమైన శక్తిగా మార్చాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే షర్మిల తనయుడు రాజారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. వాస్తవానికి గత కొద్దిరోజులుగా రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీ పై ప్రచారం జరుగుతోంది. 1996 డిసెంబర్లో రాజారెడ్డి బ్రదర్ అనిల్, షర్మిల దంపతులకు జన్మించారు. హైదరాబాద్ ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్లో పాఠశాల విద్యను పూర్తి చేశారు. డాలస్ యూనివర్సిటీలో బ్యాచిలర్స్ ఇన్ బిజినెస్ డిగ్రీ అందుకున్నారు. అమెరికాలో ఓ ప్రముఖ కంపెనీలో కొద్ది రోజులు రాజారెడ్డి ఉద్యోగం చేశారు. చిన్నతనంలోనే మార్షల్ ఆర్ట్స్ శిక్షణ పొందారు. గత ఏడాది అట్లూరి ప్రియతో రాజారెడ్డి వివాహం జరిగింది. అయితే నిశ్చితార్థ వివాహ వేడుకలకు హాజరైన జగన్మోహన్ రెడ్డి.. పెళ్లికి మాత్రం హాజరు కాలేదు. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డితో షర్మిలకు పతాక స్థాయిలో విభేదాలు ఏర్పడడంతోనే.. కుమారుడు పొలిటికల్ ఎంట్రీ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. రాజారెడ్డి యాక్టివ్ అయితే మాత్రం జగన్మోహన్ రెడ్డికి ఇబ్బందులు తప్పవని విశ్లేషకులు భావిస్తున్నారు.

## లేదంటే ఢిల్లీకి మంచి ముగింపు ఉండదు

- ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో తీవ్ర స్థాయిలో హెచ్చరిక

✍ జయభేరి, న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 9 :

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో భారత్ పై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికాతో వాణిజ్య చర్చలపై భారత్ ఏదోఒక సమయంలో దిగిరావాల్సిందేనని వ్యాఖ్యానించారు. లేదంటే ఢిల్లీకి మంచి ముగింపు ఉండదంటూ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. న్యూస్‌ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో నవారో మాట్లాడుతూ.. అమెరికాపై ప్రపంచంలోని ఏ దేశం వేయని టారిఫ్‌లు భారత్ వసూలుచేస్తోందని ఆరోపించారు. ఉక్రెయిన్ భూభాగాన్ని రష్యా ఆక్రమించకముందు మాస్కో నుంచి భారత్ తక్కువగానే చమురు (కొనుగోలు చేసేదని.. యుద్ధం తర్వాత పెద్దమొత్తంలో లాభం పొందేందుకు ఎక్కువగా కొనుగోలు చేస్తోందన్నారు. భారత్ వీలైనంత తొందరగా అమెరికాతో ప్పందం చేసుకుంటే మంచిదని నవారో వ్యాఖ్యానించారు. యూరోపియన్ యూనియన్, జపాన్, దక్షిణ కొరియా, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా వంటి దేశాలు అమెరికాతో ఇప్పటికే వాణిజ్య ఒప్పందాల కుదుర్చుకున్నాయని గుర్తుచేశారు. రష్యా, చైనాలతో పొత్తు పెట్టుకోవాలనుకుంటే భారత్‌కు మంచి ముగింపు ఉండదంటూ తీవ్ర హెచ్చరికలు చేశారు.

# యంగ్ ఇండియా మోడల్ స్కూళ్లకు ఆర్థిక సహాయం

**తెలంగాణ విద్యా రంగంలో సమూల మార్పులు తేవడానికి తాము చేస్తున్న కృషికి మద్దతు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లోని పిల్లలకు కార్పొరేట్ తరహా విద్యను అందించేందుకు తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి వివరించారు.**

✍ జయభేరి, న్యూఢిల్లీ :



ముఖ్యమంత్రి ఢిల్లీ నార్త్ బ్లాక్‌లో ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యాలయంలో నిర్మలా సీతారామన్ తో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయన్నారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు ఉంటారని, 2.70 లక్షల మంది విద్యార్థులకు ఈ పాఠశాలల్లో చదువుకునే అవకాశం లభిస్తుందని ముఖ్యమంత్రి గారు వివరించారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి రూ.21 వేల కోట్ల వ్యయమవుతుందని వివరించారు. అలాగే రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు రూ.9 వేల కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. ఈ నిధుల సమీకరణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు FRBM పరిమితి నుంచి మినహాయించాలని నిర్మలా సీతారామన్ ని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంపై చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కోరారు. గత ప్రభుత్వంలో అధిక వడ్డీలకు అప్పులు తీసుకువచ్చిందని, వాటి చెల్లింపు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారిన నేపథ్యంలో వాటి రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని కోరారు. ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తులపై నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు.

## లేడీకి మత్తిచ్చిన కాంపౌండర్

వాంఛలను తీర్చుకోవాలనే ఉద్దేశంతో బాధితురాలికి మత్తు ఇంజక్షన్ ఇచ్చి ఆమె స్పృహ కోల్పోగానే అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం బాధితురాలు తన తండ్రికి తెలియజేయడంతో కాంపౌండర్ కామాంధుడి రూపం వెలుగులోకి వచ్చింది. ఈ మేరకు బాధితురాలి తండ్రి కరీంనగర్ త్రీ టౌన్ ట్రైన్ స్టేషన్లో తన కూతురికి జరిగిన అన్యాయంపై కంప్లైంట్ ఇచ్చాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. క్రైమ్ నెంబర్ 343/25, 64(2) బిఎన్ఎస్ 2023 సెక్షన్ ప్రకారం నిందితుడిపై పలు సెక్షన్లు నమోదు చేశారు. కేసును సవాల్‌గా తీసుకున్న పోలీసులు దర్యాప్తు వేగంగా జరిపి నిందితుడు దక్షిణామూర్తిని అరెస్ట్ చేశారు.

**ప్రైవేట్ హాస్పిటల్‌లో దారుణం..**

హాస్పటల్‌లో కాంపౌండర్ పని చేస్తున్న వ్యక్తి చికిత్స కోసం వచ్చిన ఓ యువతిపై అత్యాచారానికి పాల్పడిన ఘటన గురించి పోలీస్ కమిషనర్ గౌసలం పూర్తి వివరాలు మీడియాకు వెల్లడించారు. నిందితుడు మహారాష్ట్రలోని సీరం చలో ఇంటర్మీడియట్ బైపీసీ వరకు చదివి సుమారు నాలుగు సంవత్సరాల క్రితం కరీంనగర్ వచ్చి ఆసుపత్రిలో ఉద్యోగానికి ప్రయత్నాలు ప్రారంభించినట్లుగా తెలిపారు. మొదటి ఆర్కిడ్ హాస్పిటల్లో వార్డ్ బాయ్ గా ఒక సంవత్సరం పనిచేశాడు. ఆ తర్వాత హరిని హాస్పిటల్ లో మెయిల్ స్టాప్ నర్సు గా పని చేసినట్లుగా వెల్లడించారు. నిందితుడిపై గతంలో కూడా పలు ఆరోపణలు వచ్చినట్లుగా పోలీస్ ఎంక్వైరీలో తేలిందన్నారు.

**మత్తులో కామాంధుడిగా మారిన కాంపౌండర్..**

నిందితుడు యువతిపై అత్యాచారానికి ఒడిగట్టిన సమయంలో మద్యం సేవించి ఉన్నట్లుగా పోలీసులు తెలిపారు. దక్షిణామూర్తి తరచూ మద్యం సేవించి డ్యూటీకి వస్తుండటం , పని విషయంలో కాస్త అశ్రద్ధగా ఉండటంతో ఆసుపత్రి యాజమాన్యం అతడ్ని ఉద్యోగం నుంచి తొలగించింది. జాబ్ పోయిన తర్వాత మళ్లీ సొంత ఊరికి వెళ్లిన నిందితుడు కొంతకాలం స్వగ్రామంలో గడిపి తిరిగి వచ్చి కరీంనగర్ పట్టణం లో దీపిక హాస్పిటల్లో కాంపౌండర్ గా టెక్నీషియన్ గా పనిచేస్తూ ఆదర్శనగర్ లో నివాసం ఉంటున్నాడు.

**పేషెంట్‌పై అత్యాచారం..**

పేషెంట్ గా వచ్చిన యువతిపై అఘాయిత్యానికి పాల్పడిన కామాంధుడు తరచూ అశ్లీల వెబ్‌సైట్లు చూసేవాడు. మద్యం మత్తులోనే డ్యూటీకి వస్తుండే వాడని పోలీసుల ఎంక్వైరీలో తేలింది. దర్యాప్తులో భాగంగా హాస్పిటల్ యాజమాన్యం అనుసరిస్తున్న నియమాలు పర్యవేక్షణ నిర్లక్ష్యం నుంచి సంబంధిత అధికారులకు నివేదిక పంపి తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. నిందితుడికి కఠిన శిక్ష విధించాలని అమ్మాయి కుటుంబ సభ్యులు పోలీసులను డిమాండ్ చేశారు. నిందితుడు కేవలం చెడు అలవాట్లకు బానిస కావడం వల్లే ఉన్మాదిగా మారి దుర్మార్గానికి పాల్పడినట్లుగా పోలీసులు తెలిపారు. యువత మత్తుకు అలవాట్లు బానిస కాకుండా తమ భవిష్యత్తు నాశనం చేసుకోకుండా జాగ్రత్త పాటించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ సూచించారు.

**సీసీ ఫుటేజ్‌లో క్రైమ్ స్టోరీ..**

హాస్పిటల్‌లోని సీసీ ఫుటేజ్ పరిశీలించి నిందితునిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఇకపై డాక్టర్లు ఎవరినైనా హాస్పిటల్‌లో ఉద్యోగానికి తీసుకునే ముందు అతని విద్యార్హతలు, సర్టిఫికెట్లు పరిశీలించిన తర్వాతే తీసుకోవాలని పోలీసులు డాక్టర్లకు తెలిపారు. కరీంనగర్‌లో మొట్ట మొదటిసారిగా ఇలాంటి సంఘటన జరగడంతో ఆసుపత్రి పేరు చెబితేనే స్థానికులు భయపడిపోతున్నారు. ప్రైవేట్ హాస్పిటల్‌లో లక్షలు ఖర్చు చేసి వైద్యం చేయించుకునే వాళ్లకు ఇలా మత్తు మందిచ్చి పేషంట్లపై లైంగిక దాడికి పాల్పడినట్లుగా ఆనోట ఈనోట పడటతో భయపడిపోతున్నారు. ఇలాంటి హాస్పిటల్స్ పైన జిల్లా వైద్యాధికారులు, అలాగే కలెక్టర్ చొరవ తీసుకొని వెంటనే హాస్పిటల్ ను సిజ్ చేయాలని అమ్మాయి తరపున బాధితురాలి బంధువులు ఆరోపిస్తున్నారు.

## మేడ్చల్ మల్కాజ్గిరి నూతన ప్రెస్ క్లబ్ ఏర్పాటు




- జర్నలిస్టుల సంక్షేమం అభివృద్ధి ధ్యేయమన్న నూతన కార్యవర్గ సభ్యులు
- త్వరలో మరిన్ని నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామన్న సంఘ సభ్యులు
- మేడ్చల్ మల్కాజ్గిరి జర్నలిస్టుల సంఘంలో వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన (జయభేరి న్యూస్) సీనియర్ జర్నలిస్ట్ కడారి శ్రీనివాస్

✍ జయభేరి, మేడ్చల్ :

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక లాంఛనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 60 నుంచి 70 మంది మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రిపోర్టర్లు అధిక సంఖ్యలో వచ్చి సభను విజయవంతం చేశారు. ఉదయం 10 గంటలకు మొదలైన సభ సాయంత్రం 5 గంటల వరకు నిరాటంకంగా జరిగింది. భోజనం చేసిన అనంతరం భవిష్యత్తులో తీసుకునే అనేక నూతన కార్యక్రమాల గురించి సభ్యులు మాట్లాడడం జరిగింది. సమాజంలో చిన్న పేపర్లు అంటే ఓ చిన్న చూపు ఉందని ఇకపై అలాంటి ధోరణికి చరమగీతం పాడాలని గట్టిగా నిర్ణయించుకున్నారు. కరోనా తర్వాత చిన్న పేపర్ పెద్ద పేపర్ అనే తారతమ్య భేదాలు లేవని ప్రశ్నించే తత్వం నిజాయితీగా నిర్మొహమాటంగా అవినీతిని ఎదిరించే గుణం ఉన్న ప్రతి చదువుకున్న వ్యక్తి జర్నలిస్టు అంటూ పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఏఎస్ రావు నగర్ లోని డాక్టర్ ఏఎస్ రావు సెంచరీ భవన్ లో సీనియర్ జర్నలిస్ట్ మెరుగు చంద్రమోహన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీనియర్ పాత్రికేయులు బెలిదె అశోక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఏర్పాటుతో పాటు జర్నలిస్టుల సంక్షేమ కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి విస్తృతంగా చర్చించారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్షేమ కోసం అనేక నూతన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా పి. మల్లేష్ గౌడ్ (నినాదం), ప్రధాన కార్యదర్శిగా కుమార్ (ఆదాబ్ హైదరాబాద్), కోశాధికారిగా కోలా సతీష్ కుమార్ (మెట్రో ఈవినింగ్) ఎన్నికయ్యారు. అదే విధంగా ఉపాధ్యక్షులుగా ఎండి. రియాజ్ (సిటీ టైమ్స్), గార్లపాటి శ్రీనివాస్ (ప్రజాతంత్ర), ఎన్. శ్రీనివాస్ రెడ్డి,(ఇండియన్ క్రానికల్) కడారి శ్రీనివాస్,(జయబేరి), కార్యదర్శిగా ప్రశాంత్ కుమార్, (ప్రభ న్యూస్) సంయుక్త కార్యదర్శిగా ముత్యం ముఖేష్ గౌడ్, (నేషనల్ ఎక్స్ ప్రెస్) గాడిపల్లి పరమేశ్వర్ (తెలంగాణ గళం)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. త్వరలో పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు వెంకట్, కీర్తి శీనువాస్, మెరుగు విష్ణుమోహన్, ఎస్. మోహన్ రెడ్డి, యాట రాజు, కె. సైదులు, ఎం. చిత్తారి, సురేష్ సాగర్, సింగం రాజు, పాండు గౌడ్, వెంకటాపురం రవి, ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మీ వ్యాఖ్యలు కాంగ్రెస్ అహంకారానికి నిదర్శనం..

- జైరాం రమేష్ చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ ఆగ్రహం

✍ జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 9 :

దేశ రాజకీయాలు కేవలం రెండు పార్టీలకే పరిమితం అన్నట్లుగా కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (KTR) ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నిరంతర వైఫల్యాలకు ప్రధాన కారణం ఇదేనని ధ్వజమెత్తారు. 'మాకు మద్దతివ్వకపోతే.. మీరు బీజేపీ పక్షాన ఉన్నట్లే' అనే అహంకారపూరిత వైఖరి దేశ రాజకీయాల్లో కాంగ్రెస్‌ను ఒంటరిని చేసిందని విమర్శించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా కొన్ని పార్టీల వైఖరిపై జైరాం రమేష్ చేసిన ట్వీట్‌కు కేటీఆర్ ఘాటుగా బదులిచ్చారు. దేశం ఒకప్పుడు ఉన్నట్లుగా ఇప్పుడు రెండు ముక్కల దేశం కాదని ఆయన స్పష్టం చేశారు. 'జైరాం గారు, ఇలాంటి అహంకారమే మీ పార్టీని జాతీయ రాజకీయాల్లో విఫలం చేసింది. 'మాతో ఉంటేనే మిత్రులు, లేదంటే వాళ్ల వైపు ఉన్నట్లే' అనే వాదన అసమర్థనీయమని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ కాంగ్రెస్‌కు బీటీమ్ కాదని, బీజేపీకి కూడా బీటీమ్ కాదని తేల్చి చెప్పారు. తాము తెలంగాణ ప్రజల 'ఏటీమ్' అని స్పష్టం చేశారు. ప్రాంతీయ పార్టీలను రాజకీయ ఆటల్లోకి లాగే బదులు, తమ పార్టీ ఎదుర్కొంటున్న వైఫల్యాలపై దృష్టి పెట్టాలని జైరాం రమేష్‌కు హితవు పలికారు. భారతదేశ రాజకీయాలు కేవలం కాంగ్రెస్, బీజేపీల మధ్యనే నడుస్తున్నట్లుగా భావించడం వారి వైఫల్యాలకు మరో ఉదాహరణ అని అన్నారు.



బీఆర్ఎస్ పార్టీ ప్రాధాన్యతలు తెలంగాణ ప్రజలకు కోసమేనని, తెలంగాణ ప్రజల శ్రేయస్సు, ఆకాంక్షలు, వారి గొంతుకగా ఢిల్లీలో నిలబడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఢిల్లీలోని రాజకీయాల ఆటల్లో తాము భాగస్వాములం కాదని తేల్చిచెప్పారు. రాజకీయ లబ్ధి కోసం తప్పుడు విమర్శలు చేయడం మానుకుని, తమ పార్టీ పాలనాపరమైన, ఎన్నికల వైఫల్యాలపై కాంగ్రెస్ నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలని కేటీఆర్ సూచించారు.

# ఘనంగా పేపర్ శ్రీనన్న జన్మదిన వేడుకలు

- యువతను చైతన్యపరిచే నాయకుడు పేపర్ శీనన్న
- మలయాళ స్వామి ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం.. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పాలు పంపిణీ
- టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర మఫీషియల్ కమిటీ కన్వీనర్ శ్రీనివాస్ ను సన్మానించిన జర్నలిస్టులు



**జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 09 :**

యువతకు ఆదర్శప్రాయుడు.. సమాజ సేవకుడు పేపర్ శ్రీను జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం పేపర్ శ్రీను జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పేపర్ శ్రీనన్న యువసేన నాయకులు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేయడంతో పాటు మలయాళ స్వామి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. టియు డబ్ల్యూజే(ఐజేయు) మఫీషియల్ కమిటీ కన్వీనర్ గుడుపల్లి శ్రీనివాస్ ను స్థానిక జర్నలిస్టులు ప్రత్యేకంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సన్మానం చేశారు. షాద్ నగర్ డివిజన్ లోని ఆరు మండలాల నుండి జర్నలిస్టులు పాల్గొని గుడుపల్లి శ్రీనివాస్ ను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఒకవైపు అభిమానులు మరోవైపు జర్నలిస్టుల మధ్య కేక్ కట్ చేసి అంబరానంటే విధంగా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిపల్లి శ్రీనివాస్ (పేపర్ శ్రీను) మాట్లాడుతూ; తన జన్మదినం పురస్కరించుకొని అభిమానులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. యువత అభ్యున్నతి కోసం తాను ఎల్లప్పుడూ ముందుంటానని, పలువురికి ఆదర్శంగా నిలిచే విధంగా యువతను చైతన్యపరిచేందుకు కృషి చేయనున్నట్లు వివరించారు. తనపై అభిమానంతో వచ్చిన జర్నలిస్టులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) ద్వారా తీసుకు వెళ్లేందుకు కృషి చేయనున్నట్లు వివరించారు. జర్నలిజం వృత్తిలో ఉంటూ సమాజ అభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేస్తున్నానని అందులో భాగంగానే డివిజన్ లోని జర్నలిస్టులకు ఎల్లప్పుడూ తాను అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ జే (ఐజేయు) జర్నలిస్టులు ఫెరోస్ ఖాన్, నరసింహ, రాఘవేందర్ యాదవ్, పనింద్ర, భాస్కర్, రమేష్, అనిల్, కృష్ణయ్య గౌడ్, ఫయాజ్, అల్వాల దర్శన్, మల్లికార్జున్, శంకర్, నీరటి శివకుమార్, సంతోష్, శ్రీనివాస్, అనిల్, శేఖర్, కిరణ్,సవాళ్ల రాజు, ఇలియాస్, సమీ, కాజా సోయల్, బన్నె శ్రీకృష్ణ,శ్రీకాంత్, హరి జీవన్, అర్జున్, శివకుమార్ , కార్తీక్, శ్రవణ్ గౌడ్, పేపర్ శ్రీనన్న యువసేన సభ్యులు జరుపుల రాజు నాయక్, ఎండి అష్రఫ్, ప్రశాంత్, శేఖర్ యాదవ్, పట్నం కుమార్, తోకల నందు యాదవ్, శ్రీశైలం యాదవ్, చెరుకుపల్లి యాదయ్య, మల్లేష్, బైరంపల్లి ప్రసాద్, చిలకమర్రి రవి, బొట్టు శీను, గాలిగూడం కుమార్, కమ్మదనం శీను, పవన్, సిద్ధు, అనిల్, యాదగిరి, మల్లేష్, జగన్, లు పాల్గొన్నారు..



## పెంపుడు కుక్కలకు వ్యాక్సినేషన్

- మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో కెఎల్ఆర్ వెంచర్ శివాజీ విగ్రహం వద్ద ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు బ్లూ క్రాస్ వారిచే పెంపుడు కుక్కలకు ఉచిత వాక్సినేషన్ శిబిరం నిర్వహించబడుతుందని మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ తెలిపారు. ఈ శిబిరంలో కుక్కలకు రెబీస్ మరియు ఇతర వ్యాధుల నుండి రక్షణ కలిగించే వాక్సిన్లు ఇవ్వబడతాయని కావున పెంపుడు కుక్కలను కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ పెంపుడు జంతువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కాళోజీ సేవలు మరువలేనివి

- మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్



**జయభేరి, మేడ్చల్ :**

ప్రజాకవి కాళోజీ నారాయణరావు సేవలు మరువలేనివని గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట గోపాల్ అన్నారు. మంగళవారం కాళోజీ జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కమిషనర్ వెంకట గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ భాష సంరక్షణకు కాళోజీ కృషి చేశారని కొనియాడారు. తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపర్చిన ప్రజాకవి, సామాజిక ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు అని కాళోజీ సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ అసిస్టెంట్ చంద్ర మోహన్, సానిటరీ ఇన్స్పెక్టర్ సత్యం, నర్సింహారెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జనం మెచ్చే నాయకుడు జనసేవకుడు
# మన షాద్ నగర్ పేపర్ శ్రీనన్న

**జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 09 :**



జనం మెచ్చే నాయకుడు జన సేవకుడు మన షాద్ నగర్ పేపర్ శ్రీనన్నకు హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర మాఫ్పీషియల్ కమిటి మీడియా కన్వీనర్ పేపర్ శ్రీనన్న సామాన్యుని సైతం ఆప్యాయంగా పలకరించే గొప్ప మనసున్న వ్యక్తి, ఎందరో ఆయన అభిమానులకు ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పించి, ఆయన అభిమానులు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో అందరినీ ఆదరించి అభిమానులను ఉన్నత స్థాయిలో నిలబెట్టారు. అందరూ ఉన్నతమైన జీవితాలలో వెలగాలని ఏకైక ఆకాంక్షతో అన్నా ఆపద ఉంది అంటే క్షణం ఆలోచించకుండా సాయం చేసే గొప్ప మనసున్న వ్యక్తి పేపర్ శ్రీనన్న. ఆయన చేసిన సేవా కార్యక్రమాలు..నిత్యం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో బస్సు షెల్టర్, కష్టకాలంలో నీళ్లు లేని గ్రామాలలో, దాహార్చి చేర్చడానికి నూతన బోర్లు వేయించడం, పలువురికి పరిసర ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించి వారికి అండగా ఉన్నారు. షాద్ నగర్ నియోజకవర్గ ప్రజల తరపున, పత్రికా విలేకరుల తరపున, ప్రతి ఒక్కరి తరపున పేపర్ శ్రీనన్నకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.. ఎంతో మందినీ పత్రికా రంగానికి పరిచయం చేయన నాయకుడు శ్రీనన్న.. ఎందరో అభిమానులకు పలు రంగాలలో రాణించడానికి ఎన్నో సహాయ సహకారాలు అందించి, పత్రికా రంగంలో పలువురుని ఉన్నతమైన విలేకరులుగా తీర్చిదిద్దిన ఏకైక ప్రజా సేవకుడు శ్రీనన్న. అన్నా అంటే ఆప్యాయంగా పలకరించే గొప్ప మనసున్న మనిషి అభిమానులకు ఏ సమస్య ఉన్న తక్షణమే నేనున్నా తమ్ముడు అని సమస్యను పరిష్కరించే గొప్ప మనసున్న మహానీయుడు పేపర్ శీనన్న. అందరితో కలిసి మెలిసి ఆప్యాయంగా పలకరించే మహానీయుడు. ఆయన అందరి ఆశీర్వాదంతో అష్టైశ్వర్యాలతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ ఆ భగవంతుని ప్రార్థిస్తున్నా పేపర్ శీనన్న యువసేన అభిమానులు.

# మంత్రి కోమటిరెడ్డి దిష్టిబొమ్మ దహనం

**జయభేరి, దేవరకొండ :**



భారతీయ జనతా పార్టీ దేవరకొండ మునిసిపల్ శాఖ అధ్యక్షులు వస్కుల సుధాకర్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ పిలుపుమేరకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దిష్టిబొమ్మ దహనం. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనం సందర్భంగా నల్గొండలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన రాజకీయ ప్రసంగం,ఇతర మతస్థుల గురించి గొప్పలు చెప్పడం ఏమిటని ప్రశ్నించిన బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ని అరెస్ట్ చేయడం సిగ్గు చేటని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేశ్ అన్నారు. స్థానిక ఐబి నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఎదుట మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దిష్టిబొమ్మ ను దగ్ధం చేయడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హిందువుల మనోభావాలకు కనీసం గౌరవించకుండా వినాయక ఉత్సవాలకు,నిమజ్జనానికి అడుగడుగునా ఆటంకాలు సృష్టించిందని అన్నారు.కేవలం తమ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఇతర మతాల వారిని బుజ్జగిస్తూ మెజారిటీ హిందువుల పట్ల తమ వైఖరి మార్చుకోవడం లేదని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కి హిందువులు తగిన బుద్ధి చెబుతారని అయన అన్నారు.


ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్, గుండాల అంజయ్య, ఇడం రవికుమార్, ప్రధాన కార్యదర్శులు సముద్రాల సహదేవుడు(దేవరకొండ వాసవి క్లబ్ అధ్యక్షులు) చిత్రాల నాగేంద్ర , చిలకరాజు బిక్కు. ఉపాధ్యక్షులు కాసుల శంకర్, జల్దా భాస్కర్ ,చండిశ్వర్ ,రెడ్డి శంకర్, అర్థం రమేష్, సంపంగి సైదులు.చిత్రం ఉదయ్, అప్పం అజయ్, అవ్వారి శేఖర్, పొలగోని హరి, బూషరాజు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ సిటీ మెట్రోకు వేగంగా అడుగులు

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 9:**

హైదరాబాద్ 7.5 కి.మీ ఓల్డ్ సిటీ మెట్రో కారిడార్ పనులను త్వరలో ప్రారంభించడానికి అవసరమైన అన్ని సాంకేతిక సన్నాహాలు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయని హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. అవసరమైన రైట్ ఆఫ్ వే దాదాపు అందుబాటులో ఉందని ప్రకటించారు.ప్రభావిత ఆస్తుల సేకరణ, కూల్చివేత కీలక దశకు చేరుకుందని హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ తెలిపింది. ప్రభావిత ఆస్తుల ప్రాథమిక అంచనా 1,100గా ఉన్నప్పటికీ వినూత్న ఇంజనీరింగ్ పరిష్కారాలతో ఆ సంఖ్యను 886కి తగ్గించాయని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే 550కి పైగా కూల్చివేతలు పూర్తయ్యాయని, మిగిలిన నిర్మాణాలను తొలగించే పని జరుగుతోందని చెప్పారు.వర్షాలు, పండుగలు, ఊరేగింపులు ఉన్నప్పటికీ, మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్డును 100 అడుగులకు విస్తరించడానికి క్లియరింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయని ఎన్వీఎస్ రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు. 550కి పైగా నిర్మాణాలు కూల్చివేశామన్నారు.మిగిలిన వాటిని తొలగించే పని జరుగుతోంది, ఇప్పటివరకు ప్రభావిత ఆస్తి యజమానులకు రూ.433 కోట్ల పరిహారం పంపిణీ చేశారు. సంక్లిష్టమైన విద్యుత్ కేబుల్ తొలగింపు విజయవంతంగా పూర్తి కావడంతో, మెట్రో పిల్లర్లు, స్టేషన్ నిర్మాణానికి సన్నాహక పనులు కూడా వేగవంతమయ్యాయని ఎండీ తెలిపారు.డీజీపీఎస్ సర్వే, ఖచ్చితమైన మ్యాపింగ్, భూగర్భ వినియోగాల గుర్తింపు, పునరావాసం, నేల పరీక్ష, భౌగోళికసాంకేతిక విశ్లేషణపై దృష్టి పెట్టామని ఎన్వీఎస్ రెడ్డి అన్నారు.





## తెలంగాణ భాష దినోత్సవము

**జయభేరి, దేవరకొండ :**

మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (A) దేవరకొండలో తెలుగు విభాగ ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల గొడవని తన గొడవగా భావించిన మహాకవి కాళోజీ అని పేర్కొన్నారు. ఆ తర్వాత ముఖ్య అతిథిగా వచ్చిన డి.ఎస్.ఎస్.ఆర్ కృష్ణ ఆంగ్ల ఉపన్యాసకులు, కవి విమర్శకులు మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తన జీవితం మొత్తం తెలంగాణకు అంకితంగా బ్రతికారని తెలంగాణ ప్రజల పక్షాన నిలబడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ & తెలుగు విభాగాధిపతి జి. కోటయ్య అకాడమిక్ కోఆర్డినేటర్ సి.లింగమయ్య, సి ఓ ఈ జి.లింగారెడ్డి, తెలుగు అధ్యాపకులు ఏ.శ్రీను తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్, SHG ప్రొడక్ట్స్ మేళ

- పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్, SHG ప్రొడక్ట్స్ మేళ
- ఒక మార్పు - అభివృద్ధికి మలుపు - స్వచ్ఛతకై తొలి అడుగు



**జయభేరి, దేవరకొండ :**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం మెప్మా పురపాలక సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని మినీ బస్ స్టేషన్ వద్ద స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్,SHG ప్రొడక్ట్స్ మేళ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 07 స్టాల్స్‌లో 04 రకాల ఫుడ్ ఐటమ్స్‌ను, 03 రకాల SHG ప్రొడక్ట్స్ ఏర్పాటు చేయగా మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ స్టాల్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. మెప్మా ద్వారా ఉపాధి పొందిన మహిళలు ఆర్థిక పురోగతి సాధించేలా కృషి చేయాలన్నారు. పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే ప్రజలకు కూడా నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. ప్లాస్టిక్ బ్యాగులను నిషేధించి బట్ట సంచులను ఉపయోగించాలని కోరడం జరిగింది.. ఈ సందర్భంగా సుమారు రూ.8500 వరకు ఫుడ్, SHG ప్రొడక్ట్స్ విక్రయాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ AE రాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ సురిగి శంకర్ గౌడ్, మున్సిపల్ మేనేజర్ రాకేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్కు నాయక్, మెప్మా TMC జగమంత్, మెప్మా ఆర్పీలు, వార్డు అధికారులు సిబ్బంది, సుమారు 320 మంది మహిళా సంఘం సభ్యులు, వీధి విక్రయదారులు తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లి గ్రామంలో ఇంటింటి పర్యటన




**జయభేరి, దేవరకొండ :**

యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ , రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి , రాష్ట్ర ఇంచార్జి ఖాలీద్ అహ్మద్ పిలుపుమేరకు ఈరోజు దేవరకొండ మండలం బూత్ నెంబర్ 110.111 లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొర్ర గౌతమి ఆధ్వర్యంలో మైనంపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి గ్రామంలో ఉన్న అందరకీ ఓటు ఉందా లేదా అనేది చూసారు.అలాగే డబల్ ఓటును,చనిపోయిన వారి ఓట్లను గుర్తించి వాటిని తొలగించాలని అధికారులకు పిర్యాదు చేయటం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర రాంసింగ్ నాయక్ నియోజకవర్గ ప్రదాన కార్యదర్శి వెంకటయ్య గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బంజారా మ్యాక్ సొసైటీ వారి జ్యువలరీ ఐటమ్స్ మేళ



**జయభేరి, దేవరకొండ :**

కొత్త బస్టాండ్ లో ఫుడ్ ఫెస్ట్వాల్ స్టాల్ ను మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేశారు అందులో బంజారా మ్యాక్ సొసైటీ వారి బంజారా ఐటమ్స్ మరియు జ్యువలరీ ఐటమ్స్ జూ జూట్ ఐటమ్స్ ఫుడ్ ఐటమ్స్ మొదలగు స్టాల్ లు ఏర్పాటు చేశారు ముఖ్య అతిథి మున్సిపల్ కమిషనర్ అన్నీ స్టాల్ లను సందర్శించడం. జరిగింది వారి తో పాటు జాతీయ అవార్డు గ్రహీత శ్రీ లావుడియా బాషా చౌహాన్ శాంతి ,అరుణ,జగమత్ , మున్సిపల్ సిబ్బంది పలు మహిళ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పరవాడ న్యూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా వార్షికోత్స వేడుకలు

- జర్నలిస్టులందరికీ త్వరలోనే ఇళ్ల స్థలాలు కేటాయిస్తాం*
- కూటమి ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు మేలుఎమ్మెల్యే పంచకర్ల

**జయభేరి, పరవాడ:**



కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకి సమ న్యాయంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు అన్నారు.మంగళవారం పరవాడ మరిడిమాంబ కళ్యాణ మండపంలో ఏపీ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ అనుబంధ సంస్థ పరవాడ న్యూ ప్రెస్ క్లబ్ ఆరో వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులు అందరికీ త్వరలోనే ఇళ్ల స్థలాలు కేటాయిస్తామన్నారు. అలాగే జర్నలిస్టు హెల్త్ ఇన్సూరెన్స్, ప్రమాద బీమా పాలసీలు అమలు చేయడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. గతంలో కూడా తాను పెందుర్తి సబ్బవరం,ఎలమంచిలి తదితర ప్రాంతాల్లో జర్నలిస్టులకు తన పరిధిలో ఇళ్ల స్థలాలు కేటాయించడం జరిగిందన్నారు. ఇప్పుడు కూడా పరవాడలో జర్నలిస్టులకు వీలైనంత త్వరగా ఇళ్ల స్థలాలు కేటాయిస్తానని అలాగే ప్రెస్ క్లబ్ కి అవసరమైన స్థలాన్ని కూడా కేటాయించేందుకు కృషి చేస్తానని చెప్పారు. వృత్తిపరంగా జర్నలిస్టులు వార్తలు రాసేటప్పుడు అన్ని అంశాలను పరిగణలోకి తీసుకోవాలని, తప్పు చేస్తే వాటిని సరిదిద్దుకొనడానికి అవకాశం ఉంటుందన్నారు. గౌరవ అతిథిగా హాజరైన జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు.ఇళ్ల స్థలాలతో పాటు వివిధ ప్రభుత్వ పథకాలను కూడా జర్నలిస్టులకు అందించేందుకు తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ మాట్లాడుతూ వీలైనంత త్వరలో జర్నలిస్టులు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే పంచకర్ల సానుకూలంగా స్పందించారు. తన పరిధి మేరకు జర్నలిస్టులకు సాయం అందిస్తానని చెప్పారు. వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉపకార వేతనాలు. నిరుపేదలకు దుప్పట్లు ఎమ్మెల్యే ఇతర అతిథులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసరావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు బి..ఈశ్వరరావు, అనకాపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.వెంకటేష్ ఖాదర్ పరవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కృష్ణ కార్యదర్శి నాయుడు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాస్, జడ్పిటిసి పిఎస్ రాజు, మండల జనసేన పార్టీ ఇన్చార్జి పంచకర్ల ప్రసాదు, మాజీ జడ్పీటీసీ పైల జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పల నాయుడు, వైకాపా వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు కన్నూరి వెంకటరమణ,మాజీ ఎంపీపీ మాదంశెట్టి నీల బాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాస్ కాసులు, మండల టిడిపి అధ్యక్షులు వియ్యపు చిన్న, ఎమ్మార్వో నాగరాజు, ఎంపీడీవో రమేష్ నాయుడు, పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు, రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, బిజెపి కుంద్రపు సోమునాయుడు, టిడిపి అధికార ప్రతినిధి పైల రామచంద్రరావు, పెద్ద చెరువు ఆయకట్టుదారుల సంఘం ప్రెసిడెంట్ రెడ్డి శ్రీనివాసరావు, పరవాడ న్యూ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శిలు లాలం కృష్ణారావు, పైల సన్యాసినాయుడు, గౌరవ అధ్యక్షులు పరవాడ జగదీశ్వరరావు, పైల ప్రసాదు, కసిరెడ్డి రాజు, పైల అక్కునాయుడు, బండారు శరన్ కుమార్, ద్వారపూడి శ్రీనివాసు,చుక్క రవికుమార్ తదితరులు పాల్గొన్నారు అలాగే వివిధ మండలాలకు చెందిన తెలుగుదేశం,జనసేన, వైసిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కాళోజి జయంతి ఉత్సవాలు

**జయభేరి, చందంపేట :**

జిల్లా పరిషత్ హై స్కూల్ చందంపేట యందు ఘనంగా కాళోజి జయంతి ఉత్సవాలు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన వ్యక్తి, పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది అని నినాదించిన వ్యక్తి కాళోజీ అని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు లీలారాణి కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసినారు. ఈ కార్యక్రమములో గోవిందు కొండయ్య, జోసెఫ్ చౌదరి, రామచంద్రు, లింగంపల్లి మధు, విజయ సంధ్యారాణి కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు లాలుమధుసూదన్ రెడ్డి, పాపయ్య, లాలు, విజయ్, రాములు ఘనంగా నివాళులు అర్పించినారు.

## ప్రమాదంలో మరణించిన కార్యకర్తలకు పార్టీ ఇన్సూరెన్స్ సొమ్ము అందజేత



**జయభేరి, పరవాడ:**

పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం ముత్యాలమ్మ పాలెం గ్రామం లో మరియు గొన్నవాని పాలెం గ్రామంలో ప్రమాదం వలన మరణించిన జనసేన కార్యకర్తలు అర్జీలు బంగారి,కట్ట అప్పారావులకు ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున జనసేన పార్టీ అధ్యక్షుడు,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇద్దరికీ కలిపి పది లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ సొమ్మును బాధిత కుటుంబానికి వారి నామినీలకు మంగళవారం జనసేన పార్టీ టీం ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ టీం మరియు స్థానిక జనసేన పార్టీ నాయకురాలు ముత్యాలంపాలెం గ్రామ సర్పంచ్ చింతకాయల సుజాత, పరవాడ మండల పార్టీ జనసేన అధ్యక్షుడు శ్రీనివాస్, యువ నాయకులు పంచకర్ల మణికంఠ, జనసేన పార్టీ జిల్లాకార్యదర్శి బుగిడి రామ గోవింద రావు,గొన్న రమాదేవి,మండల ప్రధాన కార్యదర్శి నరసింగరావు, జనసేన నాయకులు చింతకాయల అమ్మోరు, ముత్యాల రావు, కొవిరి తాతారావు,అర్జిల్లి కృష్ణ,గనగల కోదండ రావు,చింతకాయల అప్పారావు,అర్జీలు ఎర్రయ్య, కొండ్రపు సన్యాసినాయుడు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పంచకర్ల



**జయభేరి, పరవాడ:**

పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం పరవాడ గ్రామంలో మరిడిమాంబ కళ్యాణ మండపంలో లంకెలపాలెం గ్రామానికి చెందిన అక్కిరెడ్డి శ్రీనివాస రావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆరోగ్యశ్రీ వర్తించలేని ప్రైవేట్ హాస్పిటల్లో మెరుగైన చికిత్స చేయించుకొలేకపోవడంతో ఎమ్మెల్యే పంచకర్ల చొరవతో సీఎం సహాయనిధి కి దరఖాస్తు చేసుకున్న అనంతరం సీఎం సహాయనిది ద్వారా మంజూరైన 2,34,285 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అందజేశారు. వీరితోపాటు ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ అన్నదాతపోరుతో వైకాపా నాయుకులు గృహ నిర్భధన



**జయభేరి, పరవాడ:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పై వైస్సార్సీపీ తలపట్టిన అన్నదాత పోరు సందర్భంగా పరవాడ మండలంలో ముఖ్య నాయుకులు కార్యక్రమానికి వెళ్లకుండా కూటమి ప్రభుత్వం పోలీసులతో హౌస్ అరెస్టు చేసింది. ఈ చర్య పై నాయుకులు ఇది చాలా దుర్మార్గమని రైతులకు జరిగే ఇబ్బందులు అందుబాటులో యూరియా లేకపోవడం గత సంవత్సరం అన్నదాత సుఖీభవ డబ్బులు వేయకపోవడం, ఈ సంవత్సరం చాలా మంది రైతులకు డబ్బులు పడకపోవడం వలన రైతులు చాలా నష్టపోతున్నారని, రైతులకు జరిగే నష్టంపై రైతులకు బాసటగా వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షుడు ఇచ్చిన పిలుపు మేరకు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఆధ్యర్యంలో పార్టీ నాయకులు మరియు రైతులు ఆర్డివోకి వినతి పత్రం ఇవ్వడానికి వేళ్ళే కార్యక్రమానికి వెళ్ళ నీయకుండా కూటమి ప్రభుత్వం పోలీస్లతో హౌస్ అరెస్ట్ చేయడం చాలా అన్యాయం అని పరవాడ జడ్పీటీసీ పి ఎస్ రాజు,మండల వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు,మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు పోలీస్ శాఖ తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

- అంగన్వాడీ కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ : కలెక్టర్ మను చౌదరి

**జయభేరి, మేడ్చల్ :**



చిన్నారులకు ఇచ్చే బాలామృతం, పౌష్టికాహార సామాగ్రిని ఎక్స్పైరీ డేట్ పరిశీలించి జాగ్రత్తలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. మంగళవారం శామీర్ పేట్ మండలంలోని ఉప్పర్ పల్లిలోని అంగన్ వాడీ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తాతో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేంద్రంలోని బాలామృతం ప్యాకెట్లను పరిశీలించి ఎక్స్పైరీ డేట్ చెక్ చేసి డేట్ ముగిసే లోపు వినియోగించుకోవాలని, అదనంగా ఉంటే వేరే కేంద్రాలకు ఇవ్వాలని జిల్లా సంక్షేమాధికారికి సూచించారు. వంటగదిని, వంటి సామాగ్రిని కలెక్టర్ పరిశీలించి, గర్బిణులకు, చిన్నారులకు ఏమి ఏమి భోజనం ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అంగన్ వాడీ కేంద్రంలోని పిల్లలు ఆడుకునే ఆట వస్తులను పరిశీలించి, ఎండ తగలకుండా పైన షెడ్ ఏర్పాటు చేస్తే పిల్లలు ఆడుకుంటారని సూచించారు. కేంద్రంలో ఎంత మంది విద్యార్థుల, గర్భిణులు ఉన్నారని ఆరా తీసారు. పిల్లల ఆట వస్తులను పరిశీలించి ఇంకా ఏమైన అవసరమైతే ఏర్పాటు చేస్తామన్నారు. చిన్నారులతో ముచ్చటిస్తూ వారు చదివి వినిపించే ఆటలు, పాటలను కలెక్టర్ విన్నారు. గర్భిణులతో మాట్లాడుతూ భోజనం ఎలా ఉంటుందని, ఏ టైంకి భోజనం ఇస్తున్నారని ఆరా తీసారు. ఈ పర్యటనలో శామీర్ పేట్ తహాసీల్దార్ యాదగిరిరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి శారద, తూంకుంట మున్సిపల్ కమీషనర్ జ్యోతి, అంగన్ వాడీ టీచర్లు, తదితరులు పాల్గొనారు.





# ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

- సైదాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర భాజపా ప్రభుత్వం , ప్రధాని నరేంద్ర మోడీకి నిరసనగా దిష్టి బొమ్మ దగ్ధం చేసి రాస్తారోక్

**జయభేరి, సైదాపూర్ :**

సైదాపూర్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు & AMC చైర్మన్ దొంత సుధాకర్ ఆధ్వర్యంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలుపడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి భాజపా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైతుల పట్ల పూర్తిగా వివక్ష పూరితంగా వ్యవహరిస్తుందని.. దేశానికి అన్నం పెడుతున్న తెలంగాణ రైతాంగం పై కక్ష సాధింపు మానుకోవాలని తెలంగాణ రైతాంగానికి ఉద్దేశపూర్వకంగా యూరియా సరఫరా చేయకపోవడం..తెలంగాణ రైతులు ఆందోళన పడే పరిస్థితిని కలగజేస్తుందని రైతుల పట్ల ఇది సరైంది కాదన్నారు.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతాంగానికి తెలియజేస్తున్నది ఏమనగా ఎరువుల తయారీ సరఫరా, ఎరువులకు సంబంధించినటువంటి పూర్తి బాధ్యత అనేది కేంద్ర ప్రభుత్వానిదే అని దీన్ని రాష్ట్ర రైతాంగం గమనించాలన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు కేంద్రానికి విజ్ఞప్తి చేసినా కూడా కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల ఇలా చేయడం చాలా బాధాకరమని, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రైతాంగానికి 22.వేల కోట్ల రుణమాఫీ చేసి, రైతు భరోసా పేరు మీద ఎకరానికి 6,000.రూపాయలు తొమ్మిది రోజుల్లో 9,000 కోట్లు ఇవ్వడం గానీ, సన్న వడ్లకు 500 బోనస్ ఇవ్వడం గానీ, ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సంబంధించి అనేక కార్యక్రమాలు చేపడుతున్న తరుణంలో తెలంగాణలో వ్యవసాయం పండగల మారిందని దీనిని కేంద్ర ప్రభుత్వం జీర్ణించుకోలేక.. రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకత రావాలనే ఆలోచనతో BRS పార్టీతో క్షేత్రస్థాయిలో కుమ్మక్కై తెలంగాణ రైతాంగానికి లేని అపోహలు సృష్టించి రాష్ట్ర రైతాంగాన్ని భయాందోళనలకు గురిచేస్తుందని.. అయినా కూడా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం చాలా సిగ్గుచేటని.. సొంత రాష్ట్రం గుజరాత్ కు లాభాలు తెచ్చి పెట్టేందుకు తెలంగాణ రైతులను కేంద్రం బలి చేస్తోందని.. వీలైనంత త్వరగా రాష్ట్రానికి యూరియా సరఫరా చేయాలని లేకపోతే రైతుల చేతుల్లో కేంద్ర ప్రభుత్వం చావు దెబ్బలు తినడం ఖాయం అన్నారు.. తక్షణమే తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన ఎరువులు కేంద్ర ప్రభుత్వం సరఫరా చేయాలని.. రైతులెవరు అధైర్య పడవద్దని, రైతంగానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని యూరియా పై నిత్యం పోరాటం చేస్తుందని అన్నారు..



# బిగ్ డెబిట్ జయప్రదం చేయండి

- జార్జి రెడ్డి PDSU
- విద్యా రంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం
- ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలి
- విద్యారంగ సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు
- జార్జి రెడ్డి పిడిఎస్యు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి కళాచారి

**జయభేరి, దేవరకొండ :**




పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జార్జిరెడ్డి PDSU తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15 న హైదరాబాద్ లో జరిగే బిగ్ డిబేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ జార్జి రెడ్డి పి.డి.ఎస్. యూ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేవరకొండ కేంద్రంలో విలేకరుల సమావేశం ను నిర్వహించారు.

ఈ సందర్భంగా జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.అంజి, నల్గొండ జిల్లా అధ్యక్షులు కళాచారి లు మాట్లాడుతూ రాష్ట్రంలో గత మూడున్నరేళ్లుగా విద్యార్థులకు అందించే ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు సుమారు 8000 కోట్ల రూపాయలు పెండింగ్ ఉన్నాయని అన్నారు. దీని వలన విద్యార్థులు ఉన్నత విద్యకు తీవ్ర ఆటంకాలు ఎదుర్కొంటున్నారని అన్నారూ. గత ఏడాది కాలంగా విద్యార్థులు,తల్లి తండ్రులు తీవ్ర ఆందోళన పడుతున్నారని అన్నారు. దేశ విద్యా అభివృద్ధికి దారులు వేసే విద్యార్థులకు, విద్యా రంగానికి నిధులు విడుదల చేయడంలో నిర్లక్ష్యం ,వివక్ష తగదని హితవు పలికారు. విద్యార్థి సంఘాలు దశల వారీగా ఈ సమస్య పరిష్కారానికి పోరాడుతున్నామని తెలిపాయి. ఈ వెలుగులో ప్రభుత్వం పై మరింత ఒత్తిడి పెంచి, నిధులు విడుదల చేసేలా కృషి చేయడానికి జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ రాష్ట్ర కమిటీ బిగ్ డిబేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేధావులు, విద్యా వేత్తలు, విద్యార్థి, మహిళా,ప్రజా సంఘాల నేతలు ,వివిధ రాజకీయ పార్టీల నేతలు హాజరవుతారని తెలిపారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం విడుదల కొరకు విద్యార్థులు పోరు బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పిడిఎస్యు గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి అంజి జిల్లా కమిటీ నంబర్స్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంపులో లెక్కపత్రం లేకుండా పోయింది

# రైజింగ్ కాంట్రాక్టర్ ఎవరు?

- చీకటి కుంభకోణంపై విచారణ జరిపిస్తే నిజాలు వెలుగులోకి
- ఎవరి మేలు చెయ్యడానికి ఇసుక ర్యాంపు?
- ఉన్నత అధికారులు స్పందించాలి

**జయభేరి, వాజేడు, సెప్టెంబర్ 9 :**



ములుగు జిల్లా వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామంలో నూతనంగా ఏర్పడిన శ్రీ భీష్మ శంకర లేబర్ ఇసుక సొసైటీ పరిస్థితి అయోమయంగా మారిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఆదివాసులమైన మిమ్మల్ని అలుసుగా చూస్తున్నారని సొసైటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అసలు ఇసుక ర్యాంప్ కాంట్రాక్టర్ ఎవరు? అనేది తెలియకుండా పోయిందని వాపోతున్నారు... ర్యాంపులో జరుగుతున్న చీకటి కుంభకోణంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు....ఎవరో ఒకరు వచ్చి పేరు చెపితే వారికి 10 లారీలు ఎత్తుతారని, మరొకరు వచ్చి చెపితే వారికో పది లారీలు ఇసుక ఎత్తుతారని నాకో పది నీకో పది



అన్న చందంగా ర్యాంప్ పరిస్థితి తయారైందని అంటున్నారు.మొత్తం నాలుగు లక్షల క్వాంటిటీ కలిగిన ర్యాంపు లో గ్రామానికి రావాల్సిన క్యూబిక్ మీటర్ కి 40 రూపాయలు, ఊరికి రావాల్సిన గుడ్ విల్ ను అడ్డుకునేందుకు రైజింగ్ కాంట్రాక్టర్ ముసుగులో ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. సొసైటీ పేరిట ఉన్న బ్యాంకు ఖాతాకు సంబంధించిన చెక్కు బుక్కులను తన స్వలాభం కోసం నాకు డబ్బులు రావాల్సి ఉందని ఓ కాంట్రాక్టర్ ఉంచుకోవడం అన్యాయమన్నారు.గ్రామానికి మేలు జరుగుతుందని మేము ఆలోచిస్తే రైసింగ్ కాంట్రాక్టర్స్ అలుసుగా తీసుకొని కమిటీ సభ్యులను గ్రామస్థులను నిలువు దోపిడి చేస్తున్నారని అన్నారు....

వ్యవసాయం చేసుకునే పట్టా భూములలో ఇసుక డంప్ చేశారని వారికి రావాల్సిన డబ్బులు చెల్లించకుండ కాలయాపన చేస్తూ రేపు మాపు అంటూ ముప్పు తిప్పలు పెడుతున్నారని అన్నారు... ఇలాగే మాటలు చెపుతూ ఇసుక కాజేసి వెళ్ళిపోయే పరిస్థితులు నెలకొన్నాయంటూ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పేరుకే టీ.జి. ఎం డి.సి అధికారులు ఉన్నారని కాసుల కకృతి పడి కాంట్రాక్టర్స్ కు వత్తాసు పలుకుతున్నారని ఆరోపిస్తున్నారు.లారీ ల మీద పట్టాలు కప్పడానికి గ్రామస్థులు వెళితే వాళ్లకు సరిగా పని లేక కల్పించకుండా పది, ఇరవై లారీ లు మాత్రమే లోడ్ చేసి సైలెంట్ గా ఉంటున్నారని రోజంతా ఎదురుచూసిన సరైన కూలీ పడక నానా ఇబ్బందులూ పడుతున్నామని కూలీలు వాపోతున్నారు... ఇప్పటికైనా టేకులగూడెం ఇసుక క్వారీ విషయంలో సంబంధిత ఉన్నతాధికారులు కలెక్టర్ గారు స్పందించి గ్రామానికి రావాల్సిన గుడ్ విల్ తో పాటు ర్యాంప్ సజావుగా జరిగే విధంగా చూడాలని కోరుతున్నారు.లేని యెడల ఆందోళన బాట పడతామని హెచ్చరిస్తున్నారు....



## ప్రాథమిక పాఠశాలకు 25 బెంచీల బహుకరణ

**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 09:**

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఎల్ టి ఆర్ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో సంస్థ ఎండి లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి 25 బెంచీలను బహుకరించారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బీనారపు లావణ్య కనకయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించడం అభినందనీయమని అన్నారు .అనంతరం దాతను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొంపెల్లి శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి నవీన్, గ్రామస్తులు బచ్చలి గోపి, జహంగీర్, బిక్షపతి పాల్గొన్నారు.

## చర్ల నాయి బ్రాహ్మణ ముద్దుబిడ్డ

- ఉద్దవోలు రాముకీ బెస్ట్ టీచర్ అవార్డు



**జయభేరి, చర్ల, సెప్టెంబర్ 9 :**

ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి, శిక్షణశాఖ ఆధ్వర్య ర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వాజేడు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో పనిచేస్తున్న యు ఎస్ ఆర్ ఎం సత్య నారాయణ ఉత్తమ అధ్యాప కుడిగ కార్మికశాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి వారు మరియు ఉపాధి కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ ఐఏఎస్ వారి చేతుల మీదుగ సోమవారం హైదరాబాద్ లో అవార్డు అందుకోవడం జరిగిందిఈ అవార్డు తనకు జన్మనిచ్చి, చదువు నేర్పించిన తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులు అందరికీ అంకితం ఇస్తున్నానని ఆయన అన్నారు.




## గంధ మల్లలో చెక్ డ్యాం ను నిర్మించాలి

**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 09:**



తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో చెక్ డ్యాం ను నిర్మించాలని బిజెపి రాష్ట్ర నాయకులు సుర్వి శ్రీనివాస్ అన్నారు మంగళవారం తుర్కపల్లి మండల ప్రభాస్ యోజన కార్యక్రమాన్ని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామంలో ఇటీవల భారీ వర్షం నీటి ప్రవాహంతో కొట్టుకపోయిన ఎస్సీ కాలనీ లోని పెద్దబాయి చెక్ డ్యాం ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు కొట్టు పైన చెక్ డ్యామ్ ఇప్పటివరకు ఏ అధికారులు సందర్శించకపోవడం చాలా బాధాకరమని అన్నారు.

చెక్ డ్యాం కింద సుమారు 50 కుటుంబాలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, చేతికి వచ్చిన పంట కళ్ళముందే నష్టపోతున్నారని ఈ చెక్ డ్యాం ను వెంటనే పునర్నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.


ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్ ,ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ ,మండల ప్రధాన కార్యదర్శిలు బినారం కనకయ్య, ఏదుముళ్ళ ఆంజనేయులు, సీనియర్ నాయకులు జక్కుల వెంకటేష్, బూత్ అధ్యక్షుడు భిన్నారపు నర్సింలు, బోళ్ల జహంగీర్, నాగరాజు పాల్గొన్నారు.

## అప్పుడు ఆక్రమం.. ఇప్పుడు సక్రమం...

### రాజ్యమేలుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు

- లక్షల్లో ముడుపులు అందుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- పలుమార్లు ఫిర్యాదులు వచ్చిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారుల తీరు
- అక్రమ కట్టడాలు పై చర్యలు ఎక్కడ..?
- ముఖ్యంగా బల్దియాలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి రాజ్యమేలుతుంది

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 9 :**



రాష్ట్రంలో ఆదాయమే లేదని అంటున్న.. అధికారులు మాత్రం వచ్చే ఆదాయానికి గండి కొడుతున్నారు. ముఖ్యంగా జీఎచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి రాజ్యమేలుతుంది. ఎవరికివారు యమునా తీరు.. అన్నట్టు వ్యవహరించడంతో.. టౌన్ ప్లానింగ్ అధికారులకు కాసుల పంట పడుతుంది. వందలాది అక్రమగా షెడ్ల నిర్మాణాలు జరుగుతున్న ముడుపులకు కక్కుర్తి పడి వాటి జోలికి వెళ్లడం లేదని ఆరోపణలు ఉన్నాయి. మియాపూర్ మెయిన్ రోడ్ పిల్లర్ నం A611 ఎదురుగా అక్రమ షెడ్ నిర్మాణం జరుగుతుంది. గతంలో అక్రమ నిర్మాణం అని టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేసినారు. అదే టౌన్ ప్లానింగ్ అధికారుల అండదండలతో నిర్మాణం కొనసాగుతున్నది. లక్షల్లో ముడుపులు ముట్టేసరికి నిర్మాణం జోర్దార్ గా నిర్మాణం. దీంతో జీఎచ్ఎంసీ ఆదాయానికి వేల కోట్ల నష్టం వాటిల్లుతుంది. దీనిపై దృష్టి సారించాల్సిన ఎన్ఫోర్స్మెంట్, విజిలెన్స్ నిర్వీర్యం కావడంతో అధికారులకు ఆడింది ఆట పాడిందే పాటగా తయారైందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల రాధ రియల్టర్ వెంచర్‌లో ఒక ప్లాట్‌కు ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (LRS) క్లియరెన్స్ ఇచ్చేందుకు 10 లక్షలు లంచం డిమాండ్ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారిక... 4 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు... ఒకపక్క లంచాలు తీసుకుంటూ దొరికినా గాని మిగతా అధికారులు లంచాలకు మాత్రం వెనుకడకుండా ఏదొచ్చాగా చేయి చాపుతున్నారు. జీహెచ్ఎంసి పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారులకు అదనపు బాధ్యతలు ఇవ్వడంతో వారి అక్రమ సంపాదనపై బహిరంగంగానే విమర్శలు వెలువెత్తుతున్నాయి. జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఏసిపి (టౌన్ ప్లానింగ్) అధికారి పై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.






## కాళోజి ఆశయాలు భవిష్యత్ తరాలకు ఆదర్శం

- జిల్లా కార్యాలయంలో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు.. కలెక్టర్ మను చౌదరి

**జయభేరి, మేడ్చల్ :**

ప్రజల కోసం నిత్యం పరితపించిన కవితామూర్తి కాళోజి ఆశయాలు భవిష్యత్ తరాలకు ఆదర్శమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధర్యంలో ఏర్పాటు చేసిన కాళోజీ జయంతిని పురస్కరించుకొని కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ కలెక్టరు మాట్లాడుతూ తెలంగాణ మాండలికానికి నిలువుటెత్తు నిదర్శనం కాళోజీ అని అన్నారు. పుట్టుక నీది, చావు నీది బతుకంతా దేశానిది అన్న కాళోజి మాటలు అందరికి ఆదర్శమని అన్నారు. తెలంగాణ ప్రజల కోసం తన కలం ద్వారా తెలంగాణ భాష, యాస ఎంత మంచిగుంటుందో రాసి మరీ చూపించారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రం




**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ పట్టణంలోని బస్ డిపో నుండి కిష్టాపూర్ గ్రామం వరకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం అర్చన కాలనీవాసులు మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ కు వినతి పత్రం అందజేశారు. మేడ్చల్ బస్ డిపో నుండి కిష్టాపూర్ వరకు స్ట్రీట్ లైట్స్ లేకపోవడంతో వాహనదారులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. చీకటిగా ఉండడంతో ప్రజలు భయాందోళన గురవుతున్నారని వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చన సేవ సమితి అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, కాలనీవాసులు హనుమంత రెడ్డి, మన్మధరావు, కమలాకర్ రెడ్డి, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

- కాళోజీ కి నివాళులర్పించిన కమిషనర్ చంద్ర ప్రకాష్



**మేడ్చల్ :**

తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపర్చిన ప్రజాకవి, సామాజిక ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు అని మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ అన్నారు. మంగళవారం కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కమిషనర్ చంద్రప్రకాష్ మాట్లాడుతూ కాళోజీ రచనలు ప్రజల హక్కుల కోసం, స్వేచ్ఛ కోసం పోరాడే శబ్దంగా నిలిచాయని కొనియాడారు. ఆయన రచనలు ప్రజల భావోద్వేగాలకు అద్దం పడుతూ సాధారణ జనాల భాషలో, సామాజిక సందేశంతో ఉంటాయని, వారి రచనలు సమాజానికి మార్గదర్శకం అని అన్నారు. తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రజల మనిషి, తన కవిత్వంతో స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించిన ప్రజా కవి కాళోజీ నారాయణ రావు జయంతిని తెలంగాణ భాష దినోత్సవంగా జరుపుకోవడం హర్షణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొనారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్పో ను విజయవంతం చేయాలి



**జయభేరి, తుర్కపల్లి సెప్టెంబర్ 09:**

ఈనెల 19,20,21 తేదీల్లో హైదరాబాదులో నిర్వహిస్తున్న ఫోటో ట్రేడ్ ఎక్స్పో ను విజయవంతం చేయాలని ఫోటోగ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి జిల్లా నుండి అధిక సంఖ్యలో ఫోటో, వీడియో గ్రాఫర్స్ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్ల హరిరెడ్డి, జిల్లా కోశాధికారి తునికి దశరథ, రాష్ట్ర ఉపాధ్యక్షులు యామల ఉప్పల రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి చిలువేరు ప్రవీణ్ ,తుర్కపల్లి మండల అధ్యక్షుడు ధ్యాన బోయిన రమేష్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఏషాల శారద, జిల్లా గౌరవ సలహాదారుడు ఏషాల కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల రమేష్ ,జిల్లా కార్యదర్శి పసుల సత్యనారాయణ ,మండల ప్రధాన కార్యదర్శి కసర బోయిన నాగరాజు, చందర్ నాయక్, కొండల్, పప్పోజు సురేందర్ చారి, సిద్దంకి మహేష్ ఆకుల శ్రీనివాస్ ధ్యాన బోయిన నరసింహ పాల్గొన్నారు.



# శర్వానంద్ కొత్త ప్రయాణం.. వారికి గోల్డెన్ ఛాన్స్

టాలీవుడ్ యాక్టర్ శర్వానంద్ తన సినీ కెరీర్‌లో మరో కీలక అడుగు వేశారు. తాజాగా ఆయన OMI పేరుతో ఓ మల్టీ డైమెన్షనల్ సంస్థను స్థాపించారు. ఇది కేవలం సినిమా నిర్మాణ సంస్థ మాత్రమే కాకుండా, వెల్‌నెస్ ప్రొడక్ట్స్, హాస్పిటాలిటీ రంగాల్లో సేవలందించబోయే వినూత్న వేదికగా రూపుదిద్దుకుంటోంది. ఈ సంస్థ అధికారిక లోగోను మంగళవారం భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన శర్వానంద్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, "ఓమ్ (ఓంకారం) మరియు ఐ (నేను) కలయికగా రూపొందిన OMI పేరు ఎంతో ఆసక్తికరం. ఇది భవిష్యత్తులో ఎంతో మంది టాలెంట్‌కి వేదిక అవుతుంది" అని ప్రశంసించారు.

# శ్రీనువైట్ల దర్శకత్వంలో?




హీరో నితిన్ గత కొంతకాలంగా భారీ విజయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇటీవల విడుదలైన 'తమ్ముడు' చిత్రం ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. మరోవైపు ఒకప్పుడు వరుస బ్లాక్‌బస్టర్ హిట్స్‌తో అగ్ర దర్శకుడిగా వెలుగొందారు శ్రీనువైట్ల. ఆయన గత చిత్రం 'విశ్వం' సైతం ప్రేక్షకుల్ని నిరాశపరచింది.
ఈ నేపథ్యంలో వీరిద్దరి కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కనుందనే వార్తలు ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నాయి. దీనిని అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ రూపొందించనుందని టాక్. శ్రీను వైట్ల శైలి వినోదాంశాలతో ఈ చిత్రానికి సన్నాహాలు జరుగుతున్నాయని తెలిసింది. అయితే ఈ వార్తలో నిజమెంతో తెలియాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.



# నాట్య మయూరిని గుర్తు పట్టారా ?


ఎంతో క్యూట్ గా ఉంది కదా? అందుకే ఇప్పుడు హీరోయిన్‌గా ఫుల్ ట్రెండింగ్‌లో ఉంది. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఈ ముద్దుగుమ్మ పేరే వినిపిస్తోంది. ఇక సోషల్ మీడియాలో అయితే ఈ సొగసరి పేరు మార్మోగిపోతోంది. అలాగనీ ఈ ముద్దుగుమ్మ పెద్దగా సినిమాలేవీ చేయలేదు. ఇప్పటివరకు మొత్తం మూడు సినిమాలు చేసింది. అందులో మొదటిది సపోర్టింగ్ రోల్ అయితే మిగతావి హీరోయిన్ పాత్రలు. మొదటి సినిమా సంగతి పక్కన పెడితే.. మిగతా రెండు సినిమాలు ఈ బ్యూటీకి ఎనలేని క్రేజ్ ను తెచ్చిపెట్టాయి. ఆ అందం, అభినయం, ఎక్స్‌ప్రెషన్స్ కుర్రాళ్లకు ఫేవరెట్ గా మార్చేశాయి. చూడగానే పక్కింటమ్మాయిలా కనిపించే ఈ అందానికి ఇప్పుడుండే క్రేజే వేరు. అన్నట్లు ఈ హీరోయిన్ బ్యూటీ విత్ మల్టీపుల్ ట్యాలెంట్. చిన్నప్పుడే కూచిపుడి నృత్యంలో శిక్షణ తీసుకుంది. ఎన్నో నృత్య ప్రదర్శనలు కూడా ఇచ్చింది. ఇప్పటికీ ఖాళీ సమయం దొరికతే డ్యాన్స్, మ్యూజిక్ తదితర అంశాల్లో పిల్లలకు పాఠాలు కూడా చెబుతోంది. గత శుక్రవారం చాలా సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో అనుష్క ఘాటి, శివ కార్తికేయన్ మదరాసి వంటి పెద్ద సినిమాలున్నాయి. అయితే ఈ రెండు సినిమాలను కాదని ఒక చిన్న సినిమా సంచలనం సృష్టిస్తోంది. ముఖ్యంగా యూత్ ఈ సినిమాకు బ్రహ్మరథం పడుతోంది. అతి తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ మూవీ ఇప్పటికే బ్రేక్ ఈవెన్ సాధించింది. ఇప్పటికే లాభాల్లోకి కూడా అడుగు పెట్టింది. ఈ పాటికే అర్థమై ఉంటుంది.. మనం ఎవరి గురించి మాట్లాడుకుంటున్నామో? యస్. పై ఫొటోలో ఉన్నది లిటిల్ హార్ట్స్ అంటూ మరోసారి కుర్రాళ్ల హృదయాలు కొల్లగొట్టిన శివానీ నాగారం.



# అదరగొట్టిన అందాల భామ

చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా దక్షిణాది ప్రేక్షకులకు ఇష్టమైన నటిగా మారింది అవికా గోర్. బాలనటిగా బుల్లితెరపై సందడి చేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు హీరోయిన్‌గా వెండితెరపై అలరిస్తుంది. ఈ అమ్మడి అందాలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. ఆ తర్వాత రాజ్ తరుణ్ నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో హీరోయిన్‌గా వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సినిమా కూడా హిట్ కావడంతో వరుసగా అవకాశాలు వచ్చాయి. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. గత కొద్దిరోజులుగా అవికా గోర్ తెలుగు సినిమాలకు దూరంగా ఉంటుంది. బాలీవుడ్ లో ఎక్కువగా ఫోకస్ పెట్టింది. అక్కడ సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది.ఇక ఇప్పుడు తెలుగులో మరోసారి అదృష్టం పరీక్షించుకుంది. అది సాయి కుమార్ హీరోగా షణ్ముఖ అనే సినిమాలో నటించింది. హారర్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఇటీవలే విడుదలైంది. ఆశించిన స్థాయిలో ఈ సినిమాలో ఆకట్టుకోలేకపోయింది. మరి ఈ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తుందా లేదా అన్నది చూడాలి.

# ఇది ఫొటో కాదు.. హింసకు సాక్ష్యం.. నేపాల్‌లో పరిస్థితులపై మనీషా కొయిరాలా పోస్ట్..!



పొరుగుదేశమైన నేపాల్‌లో నిరసనలతో అట్టుడుకుతున్నది. సోషల్ మీడియాపై ప్రభుత్వం నిషేధం విధించడంతో.. వ్యతిరేకంగా భారీ ఉద్యమం చేపట్టారు. ఈ నిరసనలు తీవ్రరూపం దాల్చాయి. కీలక నగరాల్లో సైతం ఆందోళనలు మరింత ఉధృతమై విధ్వంసానికి కారణమయ్యాయి. ఆందోళనకారులను అదుపు చేసేందుకు భద్రతా దళాలు రంగంలోకి దిగినా పరిస్థితి అదుపు తప్పింది. ఇప్పటి వరకు ఆందోళనల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో బాలీవుడ్ నటి మనీషా కోయిరాలా సోషల్ మీడియా వేదికగా నేపాల్‌లో పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసింది. ఇన్‌స్టాగ్రామ్‌లో రక్తపు మరకలతో ఉన్న షూ ఫొటోను షేర్ చేసింది. 'ఇది కేవలం ఫొటో కాదు..నేపాల్‌లో జరుగుతున్న హింసకు సాక్ష్యం. ఇది చాలా భయంకరంగా అనిపిస్తోంది' అని మనీషా కోయిరాలా కామెంట్ చేశారు. మనీషా కోయిరాలా నేపాలీ భాషలో 'నేపాల్‌కు ఇది చీకటి రోజు. ప్రజల గొంతు, అవినీతికి వ్యతిరేకంగా కోపం, న్యాయం కోసం చేసిన డిమాండ్‌కు బుల్లెట్లతో సమాధానం లభించిన రోజు' అంటూ పోస్ట్ పెట్టారు. నేపాల్‌లో ఓలి ప్రభుత్వం ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, ట్విట్టర్‌లను నిషేధించింది. భద్రత కారణాలను చాకుగా చూపింది. ఈ నిర్ణయంపై జనం పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టారు. దానికి తోడు ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్లపైకి వచ్చారు. ఈ నిరసనలు హింసకు దారితీశాయి. స్థానిక యంత్రాంగం నేపాల్ రాజధానిలోని అనేక ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించింది. ఖాట్మండుతో పాటు, సున్సరాయ్ జిల్లాలోని లలిత్‌పూర్ జిల్లా, పోఖారా, బుత్వాల్, ఇటాహరిల్లోనూ కర్ఫ్యూ విధించింది. అయినా, జనం ఏమాత్రం వెనక్కి తగ్గకుండా నిరసనలు కొనసాగించారు. మంగళవారం పార్లమెంట్ భవనంలోకి సైతం నిరసనకారులు ప్రవేశించి నిప్పుపెట్టారు. ప్రధాని ఓలి రాజీనామా చేశారు. ఆయన దుబాయి ఆశ్రయం కోరినట్టు పలు నివేదికలు తెలిపాయి.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. **Cell: 9391 544 889. RNI No: TGTEL/25/A0314.** email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com